RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 01 పేజీలు: 12 శనివారం 07 జూన్ 2025

# యాదగిరి గుట్ట అభివృద్ధి చేస్తున్నాం..

ప్రజా గొంతుక డెస్క్ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. గంధమల్లను గత ప్రభుత్వం ఎందుకు పూర్తిచేయలేకపోయిందని ఆయన ప్రశ్నించారు. యాదగిరిగుట్ట పేరును గత ప్రభుత్వంలో యాదాద్రిగా మార్చారని, మేం వచ్చాక మళ్లీ ప్రజలంతా పిలుచుకునే యాదగిరిగుట్టగా మార్చామన్నారు. తిరుమల మాదిరిగా యాదగిరి గుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు.మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పామని, సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదని, గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో మూసీ పక్కన ఉన్నవారి ఇళ్లను కూలుస్తున్నామని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మూసీ పక్కన ఉన్నవారంతా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లా నుంచి వచ్చినవారే అని ఆయన అన్నారు. వారికి వెయ్యి ఎకరాలు కేటాయిస్తామని చెప్పామని, 50 వేలు జేబులో లేని మందుల సామేల్‌ను 50వేల మెజార్టీతో నల్గొండ జిల్లా ప్రజలు గెలిపించారని సీఎం రేవంత్ అన్నారు.



# బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్..

ప్రజా గొంతుక డెస్క్

బీఆర్ఎస్ కాదు.. ఇప్పుడు అది డీఆర్ఎస్.. డీఆర్ఎస్ అంటే దయ్యాల రాజ్య సమితి అని తీవ్ర స్థాయిలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అలాంటి దయ్యాలను పొలిమేరల వరకు తరిమి కొట్టాలి. దానికి నల్లగొండ జిల్లా ప్రజల సహకారం కావాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అందరు కాంగ్రెస్ నేతలను 50 వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించారు. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తమదని భరోసా ఇచ్చారు.



## వైఎస్సార్‌సీపీ నేత కుటుంబానికి

# జగన్ పరామర్శ

ప్రజా గొంతుక డెస్క్

వైఎస్సార్‌సీపీ నేత నారాయణరెడ్డి కుటుంబాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు.పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఫోన్ నుంచి కుటుంబ సభ్యులతో మాట్లాడిన వైఎస్ జగన్.. నారాయణరెడ్డి ఆత్మహత్యకు కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఖాజీపేట మండలం దుంపలగట్టుకు చెందిన నారాయణరెడ్డిపై అక్రమంగా గంజాయి కేసు పెట్టి జైలుకు పంపడంతో ఆయన పరువు పోయిందని ఆత్మహత్యకు పాల్పడ్డారు. అరెస్టు సమయంలో డబ్బులు ఇవ్వకపోవడంతో పోలీసులు తీవ్రంగా హింసించారని వైఎస్ జగన్‌కు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. పూలు అమ్ముకుని జీవించే నారాయణరెడ్డి మరణంతో భార్య, ఇద్దరి పిల్లల భవిష్యత్తు అంధకారంగా మారింది. అధైర్య పడొద్దని కుటుంబ సభ్యులను వైఎస్ జగన్ ఓదార్చారు. వారి కుటుంబానికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.





# కాళేశ్వరానికి బాస్ కేసీఆరే..

ప్రజా గొంతుక డెస్క్ కాళేశ్వరం కమిషన్ తన విచారణను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, ఆ నివేదికతో అసలు దోషులెవరో బయటపెట్టాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. మా బతుకు నిబద్ధతో ఉంది. నేనేమీ చేయలేదు. నాకేమీ తెలియదు. అంతా వాళ్లే చేశారు. కేసీఆర్, హరీష్ రావు ఆ ఇద్దరి దగ్గరే సమాచారం అంతా ఉంది. ఏం జరిగినా ఇరిగేషన్ శాఖకే సంబంధం ఉంటుంది. ఫైనాన్స్ శాఖకు అన్ని వివరాలు తెలియవు. ప్రాజెక్ట్ రీ డిజైన్ కోసం కేసీఆర్ సబ్ కమిటీ వేశారు. అందులో మేం(హరీష్, తుమ్మల పేర్లు) ఉన్నాం. నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేసినంత మాత్రాన నాకేమీ కాదు.మూడు బ్యారేజీల వ్యయం రూ. 10వేల కోట్ల లూపే ఉండొచ్చు. ప్రభుత్వం విచారణ కమిషన్ రిపోర్టులను బయటపెట్టాలి. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ ను త్వరగా బయటపెట్టాలి. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం బయటపెట్టాలి. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ప్రభుత్వానిది. ఆ నిర్ణయం తీసుకుంది కేసీఆర్...ఆయనే బాస్. కొన్ని వందలసార్లు తన మానస పుత్రిక అని చెప్పారు ” అని ఈటల మీడియా చిట్‌చాట్‌లో అన్నారు.



# కశ్మీర్‌లో నెరవేరిన వందేళ్ల కల

ప్రజా గొంతుక డెస్క్ జమ్ము కాశ్మీర్ లో వందేళ్ల కల నెరవేరింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెన ను ప్రధాని మోదీ ప్రారంభించారు. బ్రిడ్జిని జాతికి అంకితం చేశారు.జమ్మూకశ్మీర్‌లో చినాబ్ రైల్వే బ్రిడ్జిని ప్రధాని మోదీ అట్ట హాసంగా ప్రారంభించారు.ఇది ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే 5 రెట్ల ఎత్తు ఉంటుంది. ఇక ప్యారిస్‌లోని ప్రపంచ వింత అయిన ఈఫిల్ టవర్‌ను కూడా తలదన్నేలా ఈ చినాబ్ రైల్వే వంతెన ఉంటుంది



# విత్తనం నాటక ముందే 'రైతు భరోసా

ప్రజా గొంతుక డెస్క్ విత్తనం నాటక ముందే 'రైతు భరోసా అందిస్తామని, రాష్ట్రంలో విత్తనాల కొరత లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో 'తెలంగాణ రైతు మహోత్సవం'ను స్థానిక ఎంఎల్ఏ, రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు.రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది.. దేశానికి వెన్నెముక అయిన రైతును కాపాడుకోవాలి' అని అన్నారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ.. రైతుల అభివృద్ధి, సంక్షేమానికి పలు కార్యక్రమాలు చేపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి అని అన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ప్రభుత్వబడి పిలుస్తోంది మన ఉరి బడిలోనే మన పిల్లల్ని చదివిద్దాం

మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్.... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







మధిర మండలం దెందుకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీ లో మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ .జెడ్పిహెచ్ఎస్ ఎహె డబ్ల్యూ స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయల బృందం మండల అభివృద్ధి అధికారి బి వెంకటేశ్వర్లు అధ్వర్యంలో విద్యార్థుల తో వారి తల్లి తండ్రులు గ్రామస్తుల తో గ్రామం లో ర్యాలీ తీయడము విద్యార్థుల తల్లి తండ్రుల తో సమావేశం ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశం లో మండలవిద్యాశాఖ వై ప్రభాకర్ మాట్లాడుతూ మన ఉరు మన. బ డి అవశ్యకత గురించి మరియు అంగన్వాడి హ్యాండ్ వాష్ కమిటీ సమావేశం గురించి పిల్లల తల్లి తండ్రులకు గ్రామస్తులకు తెలియ జేసి మన పాఠశాలలను బలోపేతం చేయాలని విద్యను అభివృద్ధి చేస్తే సమాజం బాగుపడుతుందని ఆయన చెప్పాడు స్వచ్ఛంద విద్యా మరియు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం నూతన విద్యా స%శీ%త్సరం. 2025./ 2026.విద్యా స%శీ%త్సరానికి గాను గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల లు ఉన్నతపాఠ శాలలో విద్యార్థుల ప్రవేశాల గురించి ఉపాధి హామీ కూలీలతో చర్చిస్తున్నటువంటిఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు విద్యనుఅందిస్తామని గ్రామస్తులకు ఉపాధ్యాయులు హామీ ఇచ్చారు 2025/.2026. ప్రారంభ%శీ%సందర్భంగా బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించుకొనే తలంపు తో బడి బాట మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ప్రాథమిక పాఠశాల హైస్కూల్ పాఠశాల ఉపాధ్యాయబృందం విద్యార్థుల తల్లి తండ్రులను కలుసుకొని తమ పిల్లలను మన పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బి వెంకటేశ్వర్లు మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శ్యామలరావు కృష్ణారావు గ్రామ కార్యదర్శి బండి నాగేంద్రబాబు జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వంకాయలపాటి వెంకటేశ్వరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు హెల్త్ డిపార్ట్మెంట్ అంగన్వాడి టీచర్లు అంగన్వాడి ఆయాలు ఆశా కార్యకర్తలు గ్రామ దీపికలు పాఠశాల స్కాంవీజర్. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పగిడిపల్లి శాంతకుమారి ఇందిరమ్మ ఇ%శీ%ళ్ల కమిటీ మెంబర్ పగిడిపల్లి నాగేంద్ర పంచాయతీ సిబ్బంది పిల్లల తల్లి తండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వివేక్ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రామకృష్ణాపూర్కాంగ్రెస్పార్టీశ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)

రామకృష్ణాపూర్ శుక్రవారం చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి సరోజ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గణేష్ టెంపుల్ లో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో పూజ అర్చన చేయించి వారిరువురూ అష్టఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో కలకాలం సంపూర్ణ ఆయుష్షుతో పుణ్య దంపతులుగా ఉండాలని రామకృష్ణాపూర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ జంగం కళ, సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య,పుల్లూరి కళ్యాణ్,గోపు రాజం,కనకం వెంకటేశ్వర్లు,బొద్దుల ప్రేమ్ సాగర్,బత్తుల వేణు,కుర్మ సుగుణాకర్,మస్కం సంపత్,మల్లేష్,బాలకృష్ణ,కుర్మ సురేందర్,గోమాసే శేఖర్,ఓజ్జే ముత్తయ్య,పసరకొండ కృష్ణ,వనం యాదగిరి,సుధాకర్, సరేష్,రమేష్,శ్రీనివాస్,రాంసాయి, భాస్కర్, రవీందర్ మహిళ నాయకురాళ్లు పుష్ప, సునీత, సౌజన్య తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆచార్య జయశంకర్ బడిబాట జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ధర్మసాగర్

జూన్ 6 (ప్రజా గొంతుక న్యూస్) స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:







బడిబాట ధర్మసాగర్ గ్రామసభ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలల ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు గ్రామంలోని 10 సెంటర్ల అంగన్వాడి ఉపాధ్యాయులు స్వయం సహాయక బృందాల బాధ్యులు పాల్గొన్నారు ధర్మసాగర్ గ్రామంలోని అన్ని వార్డులలో గల బడి ఈడు పిల్లలను గుర్తించి రెండున్నర సంవత్సరాల నుండి ఐదేళ్ల లోపు పిల్లలని వారి ఇంటి సమీపాన గల అంగన్వాడి కేంద్రంలో ఐదు నుండి తొమ్మిది సంవత్సరాల పిల్లల్ని వారి ఇంటి దగ్గరలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 10 నుండి 15 సంవత్సరాల పిల్లల్ని వారి ఇంటికి దగ్గరలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు ,గ్రామ విద్యా విద్యాభిమానుల సహకారంతో పాఠశాల ఉపాధ్యాయుడు, అంగన్వాడీ టీచర్లు ఇంటింటి సర్వే నిర్వహించి బడిబయట పిల్లల్ని గుర్తించి గ్రామంలోని అన్ని అంగన్వాడి సెంటర్లలో ప్రాథమిక పాఠశాలలో మరియు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని అలాగే 15 సంవత్సరాల పై చిలుకు ఉన్న డ్రాప్ అవుట్ పిల్లల్ని మండల కేంద్రంలోని ఓపెన్ స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్చి చదువుకునేలా ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు ప్రధానోపాధ్యాయులు మురళి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్య పెరిగేలా వారి సర్వతో ముఖాభివృద్ధికి వారి గుణాత్మక విద్యకు ఉపాధ్యాయులు వినూత్న బోధనా పద్ధతులతో ఎప్పటికప్పుడు తమ బోధనా పటిమను పెంపొందించుకోవాలని అన్నారు...




## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రతిజ్ఞ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకై బడి బాట కార్యక్రఉలో బాగాంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే లక్ష్యము నెరవేర్చుటకు మరియు పిల్లల అందరిలో దాగి ఉన్న ప్రతిభ పాఠవాలను వెలికి తీసి స్వేచ్ఛ వాతావరణంలో నాణ్యమైన విద్యా ద్వారా అభివృద్ధి పరచి వారి వారి అభిలాష నియమైన రంగాలలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంకల్పములో నేను బాగస్వామి గా పాల్గొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటను విజయవంతం చేస్తామని మనసా వాచా కర్మ ప్రతిజ్ఞ చేస్తున్నానని గ్రామ యువత,పెద్దలు, ఉపాధ్యాయులు అంగని వాడి టీచర్స్ ప్రతిజ్ఞ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో

## చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగాగ్రామ సభ

గండీడ్ జూన్ 6 ప్రజా గొంతుక న్యూస్





మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడి బాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు అందరు రచ్చకట్ట దగ్గర గ్రామస్తులు అందరితో కలిసి గ్రామసభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,బి.మల్లేష్, కె.వెంకటయ్య,కె.సికిందర్,కె.తుకారం స్థానిక డీలర్ జనార్దన్ రెడ్డి,కృష్ణయ్య యాదవ్, కొండమోని పవన్,గొడుగు కొండయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వివాహ వేడుక

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మదిర మండలం వంగవీడు గ్రామం స్థానిక ఎస్సీ కాలనీవాసులు దర్శి కొండయ్య - లక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు బాబురావు (డీజే) జోత్స్న లా వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు వంగవీడు గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి వీరారెడ్డి మాజీ ఉప సర్పంచ్ దర్శి మురళి మాజీ వార్డ్ నెంబర్లు తోటపల్లి శేషయ్య మోదుగు సంపత్ అరుణ దర్శి రాజశేఖర్ దర్శి అనిల్ దర్శి తిరుపతిరావు బెల్లంకొండ అర్జున్ మరియు బాబురావు జ్యోత్స్న ల శ్రేయోభిలాషులు స్నేహితులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులను ఆదరిస్తున్న మాజీ సర్పంచ్...

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



ఆ గ్రామానికి వచ్చే కొత్త కోడళ్ళకు నజారానాగ్రామంలోని ప్రతి దళిత కుటుంబం వారి సొంత కుటుంబం లెక్కేఆ గ్రామం వచ్చే ప్రతి దళిత ఆడపడుచుకు మంగళసూత్రం రూపంలో పుట్టింటి సారేతల్లిదండ్రులు మించి ప్రేమానురాగాలను పంచుతున్న గ్రామ మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి వీరారెడ్డి దంపతులు మధిర మండలం వంగవీడు గ్రామంలో ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయంవినటానికి ఆశ్చర్యంగా ఉన్న అది నిజం.ఆ గ్రామానికి వచ్చే కొత్త కోడళ్ళకు పుట్టింటి సారెను మంగళసూత్రం రూపంలో పెళ్లి జరుగుతున్న ప్రతి దళిత కుటుంబానికి తల్లిదండ్రుల మించి ప్రేమానురాగాలను పంచుతూ వారి చేతులు మీదగా ఆ గ్రామానికి వచ్చే కొత్త కోడళ్ళకు కానుకగా ఇస్తున్న మాజీ సర్పంచ్ దంపతులు. హిందువు వివాహంలో అతి ముఖ్యమైనది,పవిత్రమైనది తాళిబొట్టు.వివాహ సమయంలో వరుడు వధువుకు మాంగల్య ధారణ చేస్తాడు.మాంగల్య ధారణ అంటే పసుపు తాడుకు పుస్తెను కట్టి దానిని వరుడు ముహూర్త సమయాన వేద మంత్రాల నడుమ వధువు మెడలో మూడు ముళ్లు వేస్తాడు.దాంతో వారి దాంపత్య జీవితం ప్రారంభం అవుతుంది.ఆ దాంపత్య జీవితంతో ఒక కుటుంబ వ్యవస్థ ఏర్పడుతుంది.ఒక కుటుంబ వ్యవస్థ ఏర్పడడంలో ఎంతో ముఖ్యమైనది మాంగల్యం ఇటువంటి మాంగల్యాన్ని అందిస్తున్న ఆ దివ్య దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా గ్రామ వాసులు కోరుతున్నారు.

## కళ్యాణలక్ష్మిసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం రోజున మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వారి ఆదేశాల మేరకు చౌటుప్పల్ లోని వివిధ గ్రామాలకు మరియు మున్సిపాలిటీ చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వ అధికారులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్యాణ లక్ష్మి 40 మరియు సీఎం రిలీఫ్ ఫండ్ 38 చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మాజీ జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,వైస్, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్, మొగుదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు,మాజీ కౌన్సిలర్లు,ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# మర్రిచెట్టుతండాగ్రామపంచాయతీ లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

ప్రజా గొంతు జూన్ 6 డివిజన్ ప్రతినిధి శ్రీరంగాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

కార్యక్రమం నేడు దేవరకొండ మండలం మర్రిచెట్టుతండా గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా మర్రిచెట్టుతండమాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని కావున విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్, బలరాం కార్యదర్శి కీర్తి. అంగన్వాడీ టీచర్ కమల. ఆయా చావలి. గ్రామస్తులు దేశ్య నాయక్, బిచ్య, చంద్రు, పాండు, హరిసింగ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు

# ఫోకస్ ఫ్లెక్సీ ప్యాక్ కంపెనీ ప్రారంభించిన.. తోటకూర వజ్రేశ్ యాదవ్

మేడిపల్లి మండలం /ప్రజా గొంతుక ప్రతినిధి 6 జూన్ 2025



మేడ్చల్ నియోజకవర్గం లోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ కార్పొరేటర్ గుర్రాల రమా వెంకటేష్ యాదవ్ ఆహ్వానం మేరకు " ఫోకస్ ఫ్లెక్సీ ప్యాక్ " కంపెనీ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ప్రభుత్వం చేశారు. ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ రోజురోజుకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అనేది మరింతగా అభివృద్ధి పథంలో నడుస్తుంది .ఇలా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకీ ఇలాంటి ఎన్నో సంస్థలుఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వారితో పాటు మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు మహేష్ గౌడ్ , కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,రాంచందర్ యాదవ్ ,తదితరులు పాల్గొనడం జరిగింది.




# ఈనెల14న జరిగే లోక్ ఆదాలత్ ను సద్వినియోగం చేసుకొండి


పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి (ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, ఈనెల 14న నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ ను పరిగి నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, జాతీయ లోక్ ఆదాలత్లో క్రిమినల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఈ పి టి ట్రాఫిక్ చలాన్లు భూ తగాదా సివిల్ కేసులు రాజీ చేసుకునే అవకాశం ఉందన్నారు దీనిని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# బంజారా సామాజిక వర్గానికి మంత్రి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానంకి కలిసిన గిరిజన సంఘ నాయకులు

ప్రజా గొంతుక జూన్ 6 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ





action.Therefore we would like to bring to your kind notice regarding the instrumental role that has been played by the Banjara community in making the The Indian National Congress party to Form it's government in Telangana and this community has shown unwavering commitment towards the Congress party, therefore we seek your support for the allocation of ministry in the upcoming cabinet expansion...

Thank you sir....

Yours Faithfully
(Korra Lakpathi)
(Baburam Naik)



జరగబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బంజారా సమాజానికి స్థానం కల్పించాలి అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరిన గిరిజన సంఘ నాయకులు. కేతావత్ బాబురామ్ నాయక్ మరియు కొర్ర.లక్ పతి చౌహాన్, గురువారం నాడు ఢిల్లీలోని కేసి వేణుగోపాల్ గారిని వారి స్వగృహంలో కలవడం జరిగింది అలాగే ఏ ఐ సి సి ఆఫీస్ లో రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ , మల్లికాహార్జున్ ఖర్గే , తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్లో ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ లేఖలు సమర్పించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి బంజారా సమాజం ఏకతాటిపైకి వచ్చి 42 నియోజకవర్గాలలో అధికంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకొచ్చారు ఉమ్మడి నల్గొండ జిల్లా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉమ్మడి వరంగల్ ఉమ్మడి మెదక్ జిల్లాలో బంజారా సమావేశం అధికంగా ఉన్నారు బంజారా సమాజం ఎక్కడైతే ఉన్నారో అక్కడే కాంగ్రెస్ పార్టీ గెలిచింది బంజారా సమాజం మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మరియు పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తి మద్దతు తెలిపింది కావున మా బంజారా సమాజాన్ని గుర్తించి మంత్రి పదవిలో స్థానం కల్పించాలని బంజారా సంఘాల నుండి విజ్ఞప్తి చేస్తున్నాము

# ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):





పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ అన్నారు.శుక్రవారం 14వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు లబ్ధిదరులకు కళ్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పోరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు రావాలంటే అనేక నెలలు సమయం పట్టేదని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ సమయంలోనే చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్,ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం చిన్ని,బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్,ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ పత్రి రాజేష్,14వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుందరయ్య నగర్ గ్రామ అధ్యక్షుడు త్రికోవెల శీను,సౌరం ప్రభాకర్,సౌరం అభిలాష్,ఎండి సంధాని,ఇసుబ్,ముసలమ్మ కుంట ఫేస్ వన్ కాశెట్టి కమలాకర్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకాబ్రచారి,తిరుపతి దస్రు నాయక్,ఎస్సార్ నగర్ యూత్ అధ్యక్షుడు తాళ్ల పెల్లి రాకేష్,పల్లకొండ చందు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# పలు వివాహా వేడుకల్లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యేకొప్పులమహేష్ రెడ్డి


ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి (విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ, పరిగి మండల పరిధిలోని పలు గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డివారితో పాటు ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్ పరిగి మాజీ ఎంపీపీ అరవింద్ దంపతులు పరిగి మాజీ ఏఎంసి చైర్మన్ సురేందర్ కుమార్ పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ హనుమంతు రెడ్డి పిరంపల్లి రాజు జేఏసీ రవి కౌన్సిలర్ కృష్ణ తహేర్ స్థానిక నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.









# నూతనగృహప్రవేశకార్యక్రమంలో పాల్గొన్న మారుతి కిరణ్

బిజెపి పరిగి నియోజకవర్గ ఇన్చార్జి మారుతి కిరణ్ బునేటి
ప్రజా గొంతుక పరిగి డివిజన్ ప్రతినిధి విజయ్ కుమార్)

పరిగి నియోజకవర్గ,పూడూరు మండల పరిధిలోని, కండ్లపల్లి గ్రామంలో బిజెపి కార్యకర్త అశోక్ గారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి పరిగి నియోజకవర్గ ఇంచార్జ్, మారుతీ కిరణ్ బూనేటి వారితోపాటు ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు మోత్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ కేశవులు,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నస్కల్ వెంకటయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జాజుల అనిల్, బిజెపి సీనియర్ నాయకులు మంచన్ పల్లి నర్సింలు,దాసయ్య,టి నర్సింలు, అంజయ్య, కండ్లపల్లి రాములు, బిజెపి యువ నాయకులు ప్రకాష్, అజయ్ గుప్తా, స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# కొనసాగుతున్న రామన్న కల్యాణ కానుక

ప్రజా గొంతుక జూన్ 6 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో గత 5 సంవత్సరాలుగా ఆడపిల్ల వివాహ సమయంలో మైనంపల్లి మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమీ-రాంసింగ్ నాయక్ తన సొంతంగా 2016 రూపాయలను రామన్న కల్యాణ కానుకను దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సూచనతో అందిస్తున్నారు నేడు మైనంపల్లి గ్రామం బీచ్యతాండకు కి చెందిన నేనవత్ బుద్య నాయక్ - కోమటి ల కుమార్తె పద్మ వివాహం బ్రిడ్జితండా కి చెందిన సుధాకర్ తో జరిగింది ఈవివాహానికి వారు హాజరై రామన్న కానుకను అందించారు.వీరి పదవి కాలం అయిపోయిన కూడా కానుక ను అందిస్తున్నందుకు గ్రామస్థులు పలువురు అభినందిస్తున్నారు ఈసమావేశంలో స్థానికులు రాములు నాయక్.సోంల నాయక్.లాలూ నాయక్.బుద్య .వడిత్య రమేష్ నాయక్ .వెంకన్న. భీంసింగ్ నాయక్ దక్నా నాయక్.లక్పతి. తదితరులు ఉన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 07 జూన్ 2025

# బిపి షుగర్ మందులను సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అందుబాటు లో ఉంచాలి

విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుల డిమాండ్ .
ప్రజా గొంతుక న్యూస్ ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)



మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం సమావేశం శుక్రవారం నిర్వహించినారు ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ సింగరేణి ఏరియాలోని ఏరియా ఆసుపత్రులలో మరియు కొన్ని డిస్పెన్సరీలలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ప్రతి నెల ఇచ్చే బీపీ ,షుగర్ ,గుండె మరియు లివర్ తదితర వ్యాధులకు సంబంధించి మందులను సకాలంలో ఆసుపత్రి సిబ్బంది ఇయ్యాక పోవడం మూలాన సింగరేణి విశ్రాంత కార్మికులు చాన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.అతి తక్కువ పెన్షన్ పొందుతున్న వారు ప్రతి నెల బయట మెడికల్ షాపులలో వందలాది రూపాయలు ఖర్చు చేసి మందులు కొనలేక చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. ఇకనైనా గౌరవ సింగరేణి సి అండ్ ఎండి సింగరేణి సీఎమ్ఓ సింగరేణి వ్యాప్తంగా అన్ని ఆసుపత్రిలో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశంలో పేర్కొన్నారుఈ కార్యక్రమంలో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య, నాయకులు పి.రాంరెడ్డి, అడిచర్ల రాజేశం,చారి ,పర్వతాల యాదవ్ ,రామస్వామి ,తదితరులు పాల్గొన్నారు

# సమ్మర్ కరాటే క్యాంప్ విద్యార్థినివిద్యార్థి నిలకు సర్టిఫికెట్లు అందజేసిన నర్మెట ఎస్సైలినగేష్

తరిగొప్పుల మండలం /ప్రజా గొంతుక ప్రతినిధి 6 జూన్ 2025





తరిగొప్పుల మండలంకు చెందిన యాటెల్లి విక్రాంత్ కుమార్ కరాటేల్లో బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్ సాధించి తరిగొప్పులకు ఒక మంచి పేరును తీసుకొచ్చారు. అంతటితో ఆగకుండా ఇటీవలకేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాణీ లక్ష్మీబాయి ప్రోగ్రాం లో భాగంగా తరిగొప్పుల మండల పరిధిలోని విద్యార్థిని విద్యార్థులకు వారికి ఆత్మవిశ్వాసానికి ఆత్మ సౌర్యానికి నింపడానికి కరాటే లోమూడు నెలలు శిక్షణ ఇవ్వడం జరిగినది. యాటెల్లి విక్రాంత్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా ఒక నెల సమ్మర్ క్యాంప్ లో భాగంగా తరిగొప్పుల మండల పరిధిలోని విద్యార్థిని విద్యార్థులకు కరాటే లలో శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ సమ్మర్ కరాటే క్యాంపులో పాల్గొనివిద్యార్థిని విద్యార్థులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందర్నీ నర్మెట్ట మండలంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ముఖ్యఅతిథిగా కార్యక్రమానికి విచ్చేసిన నర్మెట్ట ఎస్సై నగేష్ ద్వారా సర్టిఫికెట్లు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా కరాటేలో మూడు నెల రాణీ లక్ష్మీబాయి కార్యక్రమం, ఒక నెల సమ్మర్ క్యాంపు భాగంగా విద్యార్థిని విద్యార్థులకు కరాటే లో శిక్షణ ఇవ్వడం పట్ల తరిగొప్పుల మాజీ సర్పంచ్ ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండుగ కనకయ్య, బీజేపీ మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్, తరిగొప్పుల మండల ప్రజలు యాటెల్లి విక్రాంత్ కుమార్ కు అభినందనలు తెలియజేస్తూ శాలువులతో సత్కరించడం జరిగినది.

# ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11సంవత్సరాలుపూర్తి చేసుకుంటుంది


బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం... సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి..బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసు దేవ రెడ్డి ..ప్రజా గొంతుక/మల్యాల



2014,2019, 2024లో వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం , గత 11 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు చేపట్టి చారిత్రక విజయాలతో ముందు కొనసాగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి అన్నారు.. బిజెపి జాతీయ అధ్యక్షులు జేబీ నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున మల్యాల మండల కేంద్రంలో మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో స్థానిక బిజెపి శ్రేణులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో , వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగాజూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిధదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో. తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్. కొణిదెల రాజన్న. నేరెళ్ల శ్రవణ్ కుమార్. బొట్ల ప్రసాద్. కెల్లేటి రమేష్. ముదిగంటి రాజు. బొడిగ సురేష్. పిల్లి రాజశేఖర్. కటకం లత. అవుదుర్తి రమ. పొన్నం సాయికుమార్. సామ మైపాల్ రెడ్డి. కొను శ్రీనివాస్. జవ్వాజి రాజ్ కుమార్. నీలం రవి. నక్కా ఆనందం. భూసారపు మౌనిక్. కందుల వినోద్. గడ్డం నడిపి మల్లేశం. బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మధ్యవర్తుల రాజ్యం-లక్షల్లో దండుడు

ప్రజా గొంతుక న్యూస్ జూన్ 6 /భద్రాద్రి కొత్తగూడెం




జిల్లాలోని సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రి అవినీతి, అక్రమాలకు అడ్డాగా మారిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా "మెడికల్ అన్ఫిట్" ప్రక్రియలో జరుగుతున్న భారీ మోసాలు, డబ్బుల దండుడు అనేకమంది కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. , కొద్దికాలం క్రితం సింగరేణిలో పనిచేస్తున్న డ్రైవర్ రాజేశ్వరరావు అవినీతి నిరోధక శాఖ అధికారులు అదుపులోకి తీసుకొని విచారించి రిమాండ్ చేశారు . రాజేశ్వరరావు ఇచ్చిన వివరాల ప్రకారం మరి కొంతమంది యూనియన్ నాయకులను అధికారులను మధ్యవర్తులను విచారించే అవకాశం ఉన్నట్లు సమాచారం తెలుస్తోంది. ఏసిబి విచారణలో భాగంగా 2025 గురువారం ఉదయం ఐదు గంటలకు రుద్రంపూర్ మార్కెట్ ఏరియా కు చెందిన చైతన్య అనే మహిళను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకొని విచారించి రిమాండ్ చేసినట్లు సమాచారం మహిళ మెడికల్ బోర్డులో జరిగిన మెడికల్ బోర్డు అండ్ ఫిట్ చేసినందుకు పెద్ద మొత్తంలో కార్మికుల వద్ద నుండి వసూలు చేస్తున్నట్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఇప్పుడు ఈ మహిళ తో తో సంబంధమున్న యూనియన్ నాయకులు అధికారులు లకు వెన్నులో వణుకు పుడుతుంది ఎప్పుడు మా ఇంటి ప దాడి చేస్తారో అని కొందరు ఆందోళన గురి అవుతున్నట్లు గుసగుసలు వినబడుతున్నాయిసింగరేణి ఆసుపత్రిలో మెడికల్ బోర్డ్ తీవ్రమైన అవినీతికి గురి అయిందని. నిజంగా ఆరోగ్యం బాగాలేక, సింగరేణిలో పని చేయడానికి శారీరకంగా సామర్థ్యం లేక, తమ కుమారులకు ఉద్యోగం వస్తుందని ఆశపడి మెడికల్ అన్ఫిట్ కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన కార్మికులకు డాక్టర్లు, అధికారులు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపణలున్నాయి. లంచం ఇవ్వకపోతే వారి దరఖాస్తులను పక్కన పెడుతున్నారని, లేదా వివిధ కారణాలు చెప్పి తిరస్కరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. దీనికి విరుద్ధంగా, ఆరోగ్యంగా ఉన్నవారు, అన్ని పనులు సక్రమంగా చేసుకోగలిగినవారు కూడా మధ్యవర్తుల సహాయంతో వేలకు వేలు డబ్బులు చెల్లించి మెడికల్ అన్ఫిట్ సర్టిఫికెట్లు పొందుతున్నారని తెలుస్తోంది. ఈ ప్రక్రియలో డాక్టర్లు, అధికారులు పూర్తిస్థాయిలో లంచాలకు కక్కుర్తి పడి, నిబంధనలను తుంగలో తొక్కి తమకు నచ్చిన వారికి అన్ఫిట్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి మధ్యవర్తుల రాజ్యము – లక్షల్లో దండుడుసింగరేణి ఆసుపత్రిలో మెడికల్ అన్ఫిట్ దందాకు మధ్యవర్తులు కీలకపాత్ర పోషిస్తున్నారు. వీరి ద్వారానే అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయని, వేలకు వేలు, కొన్ని సందర్భాల్లో లక్షల్లో డబ్బులు చేతులు మారుతున్నాయని సమాచారం. ఈ మధ్యవర్తులు డాక్టర్లు, అధికారులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండి, తమ ఏజెంట్ల ద్వారా కార్మికులను ఆకర్షించి, వారి నుండి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలున్నాయి. ఈ డబ్బులో సింహభాగం డాక్టర్లు, అధికారులకే చేరుతోందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది.ఈ అవినీతి దందా కారణంగా నిజమైన అవసరాలున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్యం క్షీణించి, పని చేయలేని స్థితిలో ఉన్నా, లంచం ఇవ్వలేక మెడికల్ అన్ఫిట్ పొందలేకపోయి, తమ కుమారులకు ఉద్యోగం అందించలేకపోతున్నామని కార్మికులు కన్నీరు పెడుతున్నారు. సింగరేణిలో పనిచేసి, తమ జీవితాలను సంస్థకు అంకితం చేసిన తమకు, తమ చివరి దశలో ఇంతటి అన్యాయం జరుగుతుందని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో జరుగుతున్న ఈ అవినీతి దందాపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలి. నిజాయితీగా పనిచేస్తున్న కార్మికులకు న్యాయం జరిగేలా చూడాలి. అవినీతికి పాల్పడుతున్న డాక్టర్లు, అధికారులు, మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే, సింగరేణి ఆసుపత్రి ప్రజల నమ్మకాన్ని కోల్పోయి, అక్రమాలకు పరాకాష్టగా మారే ప్రమాదం ఉంది. ఈ అక్రమాలకు తెరదించి, నిజాయితీ, పారదర్శకతతో కూడిన వ్యవస్థను పునరుద్ధరించడం అత్యవసరం.



# బడిబాట కార్యక్రమం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 06:

మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున గోమారం , శివంపేట , మరియు చిన్న గొట్టిముక్కల పాఠశాలను సందర్శించి బడిబాట లక్ష్యాలను ఉపాధ్యాయులకు గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. ముఖ్యంగా బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని వివరించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఆదేశానుసారము రోజువారి బడిబాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు తప్పకుండా నిర్వహించి ప్రతిరోజు సాయంత్రం వరకు ఎంతమంది విద్యార్థులు పాఠశాల లో నమోదు అయ్యారు.ఎం ఆర్ సి కార్యాలయానికి సమాచారం ఇవ్వవలసిందిగా ఉపాధ్యాయులకు కోరిన మండల విద్యాశాఖ అధికారి బుచ్చా నాయక్ తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించండి

పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి. శ్రీలత ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 6 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ' బడి బాట ' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు టి. శ్రీలత బడిబాట కార్యక్రమం కరపత్రం ఆవిష్కరించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గడపగడపకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య గూర్చి తెలియజేశారు. అనంతరం శాయంపేట చౌరస్తాలో ఉపాధ్యాయులతో కలిసి ప్రధానోపాధ్యాయురాలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం గూర్చి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో విద్యనందిస్తున్నామని ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత పుస్తకాలు అందిస్తూ భోజన సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు పాఠశాలలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో 2025 ఎస్ ఎస్ సి ఫలితాలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన లు ఎన్. అక్షయ, డి. సాయి శ్రీ ,ఎండి. అఫ్రీన్ లకు ప్రధానోపాధ్యాయురాలు టి.శ్రీలత ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్ బాబు, సుజాత ,లక్ష్మీబాయి ,రేణుక ,గీత, కుమారస్వామి, రంజిత్ కుమార్, విజయలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు, పేరెంట్స్ కమిటీ మెంబర్స్, పాఠశాల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# రసాయన ఎరువులను తగ్గిద్దాం - భూసారాన్ని కాపాడుదాం!

కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ వి. లక్ష్మి నారాయణమ్మ
ప్రజా గొంతుక న్యూస్ జూన్ 6 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




చంద్రుగొండ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ' కార్యక్రమంలో భాగంగా ఈరోజు కృషి విజ్ఞాన కేంద్రం యువశాస్త్రవేత్తల బృందం అన్నదాతల అవగాహన కార్యక్రమం చంద్రుగొండ మండలంలోని పోరులగూడెంలోఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాఎఎ వి. లక్ష్మి నారాయణమ్మ మాట్లాడుతూ అధికంగా వాడుతున్న రసాయనిక ఎరువుల వలన భూసారం దెబ్బతింటుందని, పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, తద్వారా సాగు ఖర్చులు కూడా పెరుగుతాయని, తెలిపారు. కాబట్టి రైతులు అవసరం మేరకే రసాయన ఎరువులను వాడాలని, పాటిస్థాన్నే సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలని సూచించారు. ఇంకా పంటమార్పిడి విధానాన్ని గురించి వివరిస్తూ అధిక నికర ఆదాయాన్నిచ్చే మనగ వెదురు, పామాయిల్ లాంటి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ఉద్యాన శాస్త్రవేత్త బి. శివ ఉద్యాన పంటలలో వచ్చే చీడ పీడలను సబ్సిడీ , వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ మండల వ్యవసాయఅధికారి జి వినయ్. విస్తరణ అధికారిణి శ్రమితి భాను,58. మంది రైతు సోదరులు పాల్గోవడం జరిగింది.

# ఇథనాయిల్ పరిశ్రమ బాధిత గ్రామాల ప్రజలను..

-ఓదార్చడానికి వెళ్తున్న అఖిల పక్ష నాయకుల అరెస్టు,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 6 (ప్రజా గొంతుక):





అక్రమ కేసుల్లో బంధింపడ్డ రైతుల కుటుంబాలను పరామర్శించడానికి వారిని ఓదార్చడానికి గద్వాల నుండి పెద్ద దన్వాడ గ్రామానికి వెళ్తున్న అఖిల పక్ష పార్టీల నాయకులను శు క్రవారం ఐజ లో అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇథనాయిల్ పరిశ్రమ ఏర్పాటును ఆపాలని శాంతియుతంగా పోరాడుతున్న రైతులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపిన ప్రభుత్వ తీరు అప్రజాస్వామికం అన్నారు. రైతులపై దాడి చేసి వారిని గాయాల పాలు చేసిన పరిశ్రమ యాజమాన్య ప్రైవేటు వ్యక్తులపై కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. వ్యవసాయానికి అనుకూలమైన సాగుభూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించి ప్రశ్నించిన రైతులపై నియంతత్వంతో వ్యవహరిస్తున్న ప్రభుత్వ విధానాల వ్యతిరేకంగా ప్రజల ఐక్యం కావాలని అన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి ధైర్యం చెప్పడానికి వెళుతున్న అఖిల పక్ష సామాజిక ప్రజా సంఘాల నాయకులను మార్గ మధ్య లోనే అరెస్టు చేయడం దారుణమన్నారు. తక్షణమే ఇథనాల్ పరిశ్రమ అనుమతిని రద్దు చేసి రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి వారిని విడుదల చేయాలని లేని పక్షంలో దీర్ఘ కాల ఉద్యమానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు సీపీఐ సీపీఎం జిల్లా కార్యదర్శులు ఆంజనేయులు వెంకటస్వామి వి ఆర్ ఎస్ వి జిల్లా కన్వీనర్ కుర్వ పల్లయ్య రైతాంగ సమితి జిల్లా కార్యదర్శి గోపాల్ యాదవ్ బహుజన రాజ్య సమితి నాయకులు వాల్మీకి వినోద్ ఉప్పేర్ నరసింహ దానయ్య సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ముస్లిం సోదరులకు, సోదరీమణులకుబక్రీద్‌శుభాకాంక్షలు

జిల్లా జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,జూన్ 06:



బక్రీద్ పర్వదినం సందర్భంగా జిల్లా ముస్లిం సోదరులకు, సోదరీమణులకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపిన శివంపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ముస్లిం సోదరులు అల్లా దయతో మరియు జిల్లా ప్రజలందరూ కుల మతాలకు అతీతంగా సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లా అని ప్రార్థించడం జరిగింది.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

సిద్దాపూర్ ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మల్లేష్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సిద్దాపూర్ ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మల్లేష్ అన్నారు. శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. బడిబయటి పిల్లల్ని గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. శుక్రవారం సిద్దాపూర్ తో పాటు పలు గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని బడిబాట ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్దాపూర్ ఆశ్రమ పాఠశాల హెచ్ఎం మల్లేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి, మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థులను ఉన్నత లక్ష్యంతో తీర్చిదిద్దే బాధ్యత కూడా ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉంటుందని తెలిపారు. ఈనెల 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఈనెల 12వ తేదీన పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు, ఏకరూప దుస్తులు అందజేయాలని తెలిపారు. అనంతరం బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మణ్ నాయక్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



# సేకరించిన వరి ధాన్యానికి అన్ లైన్ ద్వారా వెంటనే చెల్లింపులు జరిగే విధంగాచర్యలు చేపట్టాలని

జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారు లను ఆదేశించారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 6 (ప్రజా గొంతుక ):

శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో వరి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ,జిల్లాలో 90 శాతం ధాన్యం సేకరించడం జరిగిందని, మిగిలిన 10 శాతం ధాన్యాన్ని త్వరితగతిన సేకరణ పూర్తి చేయాలని అన్నారు. గత రబి సీజన్ లో 3 వేల టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయగా, ఈసారి ఎన్నడు లేని విధంగా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని తెలిపారు. గతం కంటే 3 వేల శాతం వరి ధాన్యం అధికంగా సేకరించినట్లు వివరించారు. వర్షాలు కురుస్తున్నప్పటికిని రైతులకు ఇబ్బంది కలగకుండా జిల్లాలో వరి ధాన్యం సేకరణ పట్ల అధికారుల కృషిని కలెక్టర్ సంతృప్తిని వ్యక్తపరిచారు. సేకరించిన వరి ధాన్యానికి వెంటనే చెల్లింపులు జరగేలా ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వారం రోజుల్లో 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. గన్ని బ్యాగుల వినియోగాన్ని పునఃసమీక్షించి, వివరాలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సీజన్‌లో ఎదురైన సమస్యలు, అవసరమైన కొత్త కొనుగోలు కేంద్రాలపై వివరాలతో కూడిన నివేదికను ఒక వారం లోపు సమర్పించాలని,తద్వారా తదుపరి సీజన్‌లో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవచ్చనిసూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమన్వయం తో, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ రావు, పౌరసరఫరాల అధికారి స్వామికుమార్, జిల్లా కోఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు,ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మగ్గం వర్క్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅ తిథిగా హాజరైన...

మాజీ జడ్పీటీసీ,గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు శ్యామల హనుమంతు నాయుడు,జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 6 (ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో వర్షిణి కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్ %డ% మగ్గం వర్క్ షాప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి,ప్రారంభించారు. అనంతరం, బాసు శ్యామల హనుమంతు నాయుడు గారిని షాప్ యజమాని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,బాసు గోపాల్,ముని మౌర్య,బాసు బొజ్జయ్య నాయుడు,రాజు,చాకలి శ్రీనివాసులు,గుడిసె నాగేష్, కురవ చంటి,బాసునరసింహ,తిమ్మప్ప, ఈరన్న, డి.ఆర్..నాయుడు,వీరేష్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలే గ్రామాలకుపట్టుగొమ్మలు

మల్లకల్ మండల విద్యాధికారి జి.సురేష్,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 6 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నేడు బడిబాట కార్యక్రమంలో భాగంగా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి గ్రామ సభను ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలే గ్రామాలకు పట్టుకొమ్మలని , గ్రామంలోని పెద్దలు,యువత, తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ కర్తవ్యం గా భావించి 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. మన పాఠశాల లను మనమే కాపాడుకోవాలని ప్రైవేటు విద్యాసంస్థల కంటే ప్రభుత్వ విద్యా సంస్థలు అన్ని రకాల సదుపాయాలు కలిగి ఉన్నాయని అదే విధంగా అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని సూచించారు. అందరితో కలిసి బడిబాట ప్రతిజ్ఞ చేశారు. నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన ఏకరూప దుస్తులను ఎంఈఓ గారికి ఏపీఎం నరహరి అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, పంచాయతీ సెక్రటరీ తిరుమలయ్య,ఏపీఎం నరహరి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత,స్టిచ్చింగ్ ఏజెన్సీ మెంబర్ లక్ష్మి , ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, బలరాం, భాస్కర్,గీత,రిజ్వాన, లక్ష్మి, ఈశ్వరి బాయ్ తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగ గా శ్రీ ఆంజనేయ స్వామికి రజత కవచధారణ...

జోగులాంబ గద్వాల జిల్లా జూన్ 6 (ప్రజా గుంతక):



జోగులాంబ గద్వాల జిల్లా ధరూరూ మండలం పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి మూల విగ్రహానికి వెండితో తయారుచేసిన కవచాన్ని ఉడిపి ఫలమారు ఉభయ పీఠాధిపతులు చేతుల మీదుగా కవచనాన్ని అలంకరింపజేశారు. ఆలయ అర్చకులు ఆధ్యకేశవాచారి, చైర్మన్ గిరి రావు ఆధ్వర్యంలో వామనాచారి కృష్ణాచారి మద్వాచారి తిరుమల్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి పలువురు భక్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామీజీలు మాట్లాడుతూ పెద్ద చింతరేవుల శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు మంత్ర అక్షతలు అందజేసి ఆశీర్వదించారు.

# హెూలియా దాసరి సంక్షేమ సంఘం..

-జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఉప్పు అంజి,
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 6 (ప్రజా గుంతక):



జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఉప్పు అంజి గారిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ..ఇలాంటి మరెన్నో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆ భగవంతుని ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులకు ఉండాలని జిల్లా ప్రజలుఆర్థిక జన్మదిన శు భాకాంక్షలతో హెూలీయ దాసరి ఆకుల రామచంద్రలు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 07
జూన్ 2025

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను...

దివ్యాంగులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని,-జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 6 (ప్రజా గొంతుక):



శుక్రవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు మహిళలు,శిశు, వయోవృద్ధులు,దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా జిల్లాలోని 93 మంది దివ్యాంగులకు రూ.21.27 లక్షలతో 114 పరికరాలను గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి దివ్యాంగులు అభివృద్ధి చెందడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యంమని తెలిపారు.దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఎప్పుడూ వినడానికి, పరిష్కరించడానికి సిద్ధంగా ఉంటుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో జిల్లాలోని గట్టు మండలంలో గత సెప్టెంబర్ 28న నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో అర్హులైన దివ్యాంగులను గుర్తించి, ఇప్పుడు వారికి అవసరమైన అత్యాధునిక పరికరాలను అందజేస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తున్నాయని,అందులో భాగంగా ప్రతి దివ్యాంగుడు యుఐడి కార్డ్ పొందడం ద్వారా దేశంలో ఎక్కడైనా ఆయా సదుపాయాలు పొందగలరని అన్నారు.ప్రభుత్వం ద్వారా రూ.4000 పింఛన్, ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్,ఆర్థిక సహాయ సబ్సిడీలు వంటి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు.త్రైసైకిళ్లు 28,బ్యాటరీతో నడిచే త్రైసైకిళ్లు 35,వీల్ చైర్లు 7,వాకింగ్ స్టిక్స్ 8,క్రచెస్ 4,బీటీఈ డిజిటల్ హెయిరింగ్ ఎయిడ్స్ (జింక్ ఎయిర్ బ్యాటరీస్‌తో) 16, టీఎల్ యం కిట్లు 12,సుగమ్య కేన్ 2 ,స్క్రీన్ రీడర్‌తో కూడిన స్మార్ట్‌ఫోన్‌లు 2 పంపిణీ మొత్తం 114 పరికరాలు చేయడం జరిగిందని తెలిపారు.మీరు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలాని సూచించారు.గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగుల కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వ సహకారంతో అలిమ్కో సంస్థ ద్వారా త్రైసైకిళ్లు,బ్యాటరీ త్రైసైకిళ్లు,వీల్ చైర్లు, అవసరమైన ఇతర పరికరాలను పంపిణీ చేస్తునట్లు తెలిపారు.దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు.జిల్లాలో 93 మంది దివ్యాంగులకు రూ. 21.27 లక్షల విలువైన 114 పరికరాలను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులకు అందించిన పరికరాలను సమర్థవంతంగా ఉపయోగించాలని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందించేందుకు ప్రభుత్వంతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,జిల్లా సంక్షేమ అధికారి సునంద,అల్మికో ప్రతినిధి సునీత దాస్,దివ్యాంగులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద్ రావు జన్మదిన వేడుకలు

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):




వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కాలేజీ గ్రౌండ్లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు జన్మదిన వేడుకలు బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ఆధ్వర్యంలో మండలపార్టీ కార్యకర్తలు,అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు మారుతి కిరణ్ బూనేటి,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్,మాధవ రెడ్డి,శివరాజ్,కెఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నా అని పిలిస్తే ఆప్యాయతతో అనురాగాలతో చిరునవ్వు చిందిస్తూ పలకరించే మంచి మనసున్న మహోన్నత వ్యక్తి ప్రహ్లాద్ అన్నా అని కొనియాడారు.పరిగి నియోజకవర్గం లోని ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడుతూ వారి సమస్య తన సమస్యగా భావించి వెంటనే పరిష్కరించే ముఖ్య వ్యక్తి అని అన్నారు.నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉండి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తూ వివిధ పార్టీల యువతను తన వైపు మళ్లించుకొని పార్టీ బలపరిచిన వ్యక్తుల యొక్క గెలుపు కొరకు అహర్నిశలు శ్రమించే నాయకుడు అన్నారు.పరిగి నియోజకవర్గంలో బిజెపి పార్టీ ఇప్పటివరకు ఉంది అంటే అది కేవలం ప్రహ్లాద్ యొక్క ఘనతనే అన్నారు.ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో కలకాలం జీవించాలని అన్నారు.గ్రామ పంచాయతీ సిబ్బంది కూడా ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సౌమ్యారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్,టెలికం,అడ్వైజారి మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్,దిశా కమిటీ మెంబర్,మాజీ సర్పంచ్ జానకిరామ్ చౌహాన్,పాండు,సురేష్,ప్రధాన కార్యదర్శులు హనుమంతు,బిజెపి పార్టీ ముఖ్య నాయకులు,మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు,వివిధ మండల శాఖల అధ్యక్షులు,వివిధ గ్రామాల నుండి వచ్చిన అభిమానులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లిం సమాజానికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు:ఎంపీ రవిచంద్ర

ప్రజా గొంతుక/ హైదరాబాద్/ జూన్ /6



బక్రీద్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని,ఈ పర్వదినాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం సమాజం ఘనంగా జరుపుకుంటుందని,ఈ మాసంలో పవిత్ర హజ్ యాత్ర కొనసాగుతుందని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.మహ్మద్ ప్రవక్త బోధనలు మానవాళికి నాడు,నేడు, ఏనాడైనా ఆచరణీయం,అనుసరణీయం అని... ప్రేమ, శాంతి,సహనం,దయ,కరుణ,సత్యం గురించి ఉద్బోధించారని చెప్పారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉన్నాయని,మైనారిటీల సంక్షేమం,అభ్యున్నతికి కృషి చేశారని ఎంపీ రవిచంద్ర తెలిపారు.రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ప్రార్థనా స్థలాల మరమ్మతులు,ఆధునీకరణకునిధులు అందించారని,పేద కుటుంబాలకు నూతన వస్త్రాలు బహుకరించారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ముస్లిం మైనారిటీలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గాను పెద్ద ఎత్తున గురుకులాలను నెలకొల్పారన్నారు.బాల్య వివాహాలను అరికట్టడానికి, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు షాధీ ముబారక్ పథకాన్ని ప్రవేశపెట్టి 1,00,116 రూపాయల చొప్పున సాయమందించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.విదేశాలలో ఉన్నత కోర్సులు అభ్యసించే యువతకు 20లక్షల చొప్పున ఉచితంగా అందజేశారన్నారు.ఈ పర్వదినం సందర్భంగా తెలంగాణ ముస్లిం సమాజానికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.పండుగను కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

# వికసిత్ భారతలక్ష్యంగాబిజెపిపనిచేస్తుంది

బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట జూన్ 6 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో బిజెపి మండల నూతన కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జన్నే మొగిలి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి 11 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి పని చేస్తుందని భారతదేశం 2047 నాటికి ఒక పూర్తిగా వికసిత దేశంగా మారాలన్న దృష్టితో ఏర్పడిన అభిప్రాయం. ఇది భారతదేశం స్వాతంత్ర్యం సాధించి 100 సంవత్సరాలు పూర్తయ్యే సమయానికి దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన దేశంగా నిలిపే నరేంద్ర మోడీ వికసిత్ భారత్ లక్ష్యంతో ఆర్థిక అభివృద్ధిభారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా తీర్చిదిద్దడం వంటి సమాజ పరంగా సమగ్రత,పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడం,పరిశుభ్రమైన, పర్యావరణ పరిరక్షణతో కూడిన అభివృద్ధి ,సాంకేతికత ఆధారిత,భారత విలువలు మరియు సంస్కృతిని పరిరక్షించుకుంటూ అభివృద్ధి సంస్కృతి, భాషలు, సంప్రదాయాలను గౌరవిస్తూ ఆధునికతను అంగీకరించడంఇది భారత యువతకు ఒక ప్రేరణాత్మక దిశను చూపుతుందిదీని ద్వారా ప్రభుత్వ విధానాలు, పెట్టుబడులు, సంస్కరణలు ఒక దీర్ఘకాలిక దృష్టికోణంతో అమలవుతాయిప్రపంచవ్యాప్తంగా భారతదేశ స్థానం మరింత శక్తివంతంగా మారుతుంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ కానుగుల నాగరాజు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు, యువ మోర్చా జిల్లా కార్యదర్శి లాడే శివ, మండల ఉపాధ్యక్షుడు కోమటి రాజశేఖర్, మండల ప్రధాన కార్యదర్శులు మామిడి విజయ్, భూతం తిరుపతి, మండల కార్యదర్శులు మేకల సుమన్, వంగరి శివ శంకర్,కొంగరి భారతి, సీనియర్ నాయకులు మోత్కూరు సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, వంగల భాస్కర్ రెడ్డి, మునుకుంట్ల చంద్రమౌళి, కన్నెబోయిన రమేష్, మూడేడ్ల పైడి, పరుషబోయిన శంకర్, బత్తుల రాజేష్, కొంగర సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి, మూడేడ్ల రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.




# గోవధ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలి

భజరంగ్ దళ్ ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

గోవధ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శుక్రవారం అచ్చంపేటలోని డీఎస్పీని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భజరంగ్ దళ్ అచ్చంపేట ప్రఖండా సంయోజక్ శివ చంద్ర మాట్లాడుతూ, గోవధ వల్ల సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని, హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని తెలిపారు.గోవులను రక్షించడం మనందరి బాధ్యత అని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డీఎస్పీ, సమస్యను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భజరంగ్ దళ్ కమిటీ సభ్యులు శివాజీ నరేష్, చందులాల్ చౌహాన్, అమర్, అజయ్, చైతన్య చారి, బాలకోటి తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలని..

జోగులాంబ గద్వాల జిల్లా జర్నలిస్టులు డిమాండ్,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 6 (ప్రజా గొంతుక):




గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో పచ్చని పోలాలను విధ్వంసం చేస్తూ కాలుష్యాన్ని వెదజల్లుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు తిరగబడిన పోరాటంలో చెలరేగిన హింసకు బాధ్యుడిగా జనం సాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్పై కేసు పెట్టడాన్ని బాధ్యతా యుతమైన పత్రిక ఎడిటర్పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని ఇథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపించి సంపాదకుడు రెహమాన్పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని జిల్లా ఐ డి ఓ సి కార్యాలయం లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు కు వినతి పత్రం అందజేసిన జోగులాంబ గద్వాలజిల్లా జర్నలిస్టులు.




# మల్దకల్ ఎంపీడీవో కార్యాలయంలో - అంతర్జాతీయ యోగా దినోత్సవ కరపత్రాలు విడుదల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి (మల్దకల్)

మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో హోమియోపతి డాక్టర్ జయమ్మ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం సూపరిండెంట్ నర్సన్న వారి సిబ్బంది చేతుల మీదుగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈనెల 21 వ తేదీన యోగ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంలో హోమియోపతి డాక్టర్.జయమ్మ మాట్లాడుతూ.... యోగాసనాల ప్రాముఖ్యత,వ్యాధి నిర్ధారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు మహేశ్వరి,యోగా శిక్షకుడు కృష్ణ, అటెండర్ శంకరన్న తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 07 జూన్ 2025



# పేదల వైద్యునికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పరిసర ప్రాంత ప్రజలకు పేదల వైద్యుడిగా పేరుగాంచిన కెవిఆర్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కోట రాంబాబు జన్మదిన వేడుకలు ఎమ్మార్పీఎస్ మరియు వివిధ హోదాలలో ఉన్న ఉద్యోగులు రాజకీయ నాయకులు మరియు వైద్యశాల సిబ్బంది ఆధ్వర్యంలో కెవిఆర్ హాస్పిటల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ మధిర మండల మాజీ అధ్యక్షులు కొండూరు రాజేష్ మాదిగ ఎంఎస్పి మధిర మండల అధికార ప్రతినిధి మరియు ప్రజా గొంతుక న్యూస్ మధిర నియోజకవర్గం ఇంచార్జ్ ఇరుగు పుల్లారావు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైజయంతి సిల్క్స్ షో రూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 06 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వైజయంతి సిల్క్స్ షోరూ మ్ ను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ వైజయంతి సిల్క్స్ షోరూమ్ ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,



సమానము కావున నాణ్యత పాటిస్తూ వినియోగదారులకు మంచి సేవలు అందిస్తూ వారి మనసును చూరగొన్నలని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు నడుచుకోవాలని వారి మన్ననలు పొందలని, వ్యాపారంలో మరింత విస్తరించి దినదినాభివృద్ధి చెందలని పీఏసీ చైర్మన్ గాంధీ నిర్వాహకులకు తెలియచేశారు. సామాన్య ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడం, కస్టమర్ల అభిరుచికనుగుణంగా, మార్కెట్ పోటీతత్వంలో సరికొత్త రకాల చీరలతో అందుబాటులోకి రావడం గొప్ప శుభపరిణామం అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.



## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవము లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన:మోహన్ నాయక్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా : జూన్: 06 నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఉపాధ్యాయులు మంకెన రామచంద్ర రెడ్డి-కవిత దంపతుల కుమారుడు వేదాంత్ రెడ్డి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొని చిరంజీవి వేదాంత్ రెడ్డిని ఆశీర్వదించిన నల్గొండ జిల్లా తెలంగాణ గిరిజన సంఘ ఉపాధ్యక్షులు రామావత్ మోహన్ నాయక్ ఈ వేడుకలో గొట్టిపాటి అమిత్ బాల ప్రశాంత్(సన్నీ) బోయ శ్రీనివాస్ రెడ్డి,రమావత్ నందు,కిషన్,శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు



# శేరిలింగంపల్లి పరిధి ఎక్సైజ్ ఆధ్వర్యంలో భారీగా డిఫెన్స్, విదేశీ మందు పట్టివేత

శేరిలింగంపల్లి ప్రతినిధి, జూన్ 06 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి పరిధిలోనీ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వారికి వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం నాడు సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మాతృశ్రీ నగర్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానం వచ్చిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా భారీగా డిఫెన్స్ మద్యంతో పాటు విదేశీ మద్యం పట్టుబడింది. ఈ మేరకు శేర్లింగంపల్లి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ ఈ కేసు కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. %వీ%.గాంధీ(65) తండ్రి వీరయ్య స్థానికంగా మాతృశ్రీ నగర్ లో నివాసం ఉంటున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలని దురాలోచనతో విదేశీ మద్యం తో పాటు డిఫెన్స్ మద్యం స్థానికులకు అమ్ముతుంటాడని ఆయన తెలిపారు. ఆ నిందితుని అదుపులోకి తీసుకొని మరింత లోతుగా విచారణ మొదలుపెట్టారు. పలు కోణాలలో ఎక్సైజ్ పోలీసులు ఆ నిందితుడిని విచారిస్తున్నారు



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## ఆపదలో అండగా సహాయం అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొప్పు మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం గా పోతుల రాములు యాదవ్ ( సామాజిక సేవ కార్యకర్త) 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. వీరి వెంట బుడిగ రామచంద్రం ,నీల పాపయ్య, నర్సింగ ఎల్లేష్, దొమ్మాట వెంకటేష్ ,కొప్పు ఉప్పలయ్య ,సంగమల్ల బాపిరాజు, కోక్కలకొండ సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ లో అంగరంగ వైభవంగా తెలంగాణ రైతు మహోత్సవం

## చేర్యాల మార్కెట్ కమిటి చైర్మన్ నల్లా నాగుల శ్వేత వెంకన్న

ప్రజా గొంతుక సిద్దిపేట: శుక్రవారం జిల్లాలోని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ లో అంగరంగ వైభవంగా తెలంగాణ రైతు మహోత్సవం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హాజరై ఈ కార్యక్రమం ను ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ తో పాటు తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు.ఈ మహోత్సవానికిరైతులుపెద్దసంఖ్యలోహాజరయ్యారు.ప్రత్యేకంగావ్యవసాయ ం,ఉద్యానవన, పశుసంవర్ధక మరియు మత్స్య శాఖ,వ్యవసాయ అనుబంధ రంగాల ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన 150 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. మహోత్సవ కార్యక్రమానికి సిద్ధిపేట జిల్లా కలెక్టర్ జిల్లా అధికార యంత్రాంగం,ఆయిల్ ఫెడ్ సిబ్బంది,మార్కెట్ కమిటీ చైర్మన్లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

